# ఇ.ఎస్.పి.

—శాంతా మూర్తి

“**అంకుల్!** మీరలా చకచకా వ్రాసుకుపోతూ ఉంటే నాకేమనిపిస్తుందో తెలుసా?” నా ముందు కూర్చున్న పద్మిని, మరీ ముందుకు వంగి బల్లపై చుబుకాన్ని ఉంచి, నేను వ్రాసుకుపోతూ ఉన్న దానినే చూస్తూ అన్న మాటలకు, నవ్వు వచ్చింది. కారణం, తనకు అనిపిస్తున్న దానిని, ఈ రెండేళ్ళుగా రోజుకు ఒక్కసారి అయినా చెపుతూ ఉంటుంది.

“ఏమనిపిస్తుంది? 'మంచి జమీందారు కథ' ఒకటి వ్రాయాలని పిస్తుంది.” తల ఎత్తక, నా పని చేసుకుపోతూనే అన్నందుకు పద్మిని—

“ఎన్నిరోజుల నుండో అనుకుంటున్నాను, అంకుల్! కానీ, ఎలా వ్రాయాలో తెలియడం లేదు” అంది, వ్రాయలేక పోతున్నందుకు నిరాశ చెందుతూ.

పద్మిని ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు కూతురు. నేను, ఆయన ఢిల్లీలో పక్క పక్కనే ఉన్న ఫ్లాట్ లలో ఉంటున్నాము. ఇద్దరమూ ఆంధ్రులమే కాబట్టి, మా పరిచయం ఇట్టే స్నేహభావం దాల్చేసింది. అందులోనూ, ఆయన కూతురు—ఒంటరి వాణ్ణి, బ్రహ్మచారిని అయిన నాకు బాగా మాలిమి అయిపోయింది. ఆ అమ్మాయిలో ఉన్న కొన్ని ప్రత్యేకమయిన గుణాలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. తెలివైన తన మాటలతో, చేతలతో ఎదుటి వారిని సంతోష పెడుతుంది కానీ, విసిగించదు. పదేళ్ళ వయస్సు పిల్ల అయినా, ఆ వయస్సుకు మించిన తెలివితేటలు ఉన్నాయి ఆ అమ్మాయిలో. చక్కగా కబుర్లు చెప్పడం ఆ అమ్మాయి ప్రత్యేకత. అవి పంచదార చిలకలే. అందుకే పదేళ్ళ పద్మిని, నలభై ఏళ్ళ ఈ న్యూరో సర్జన్ కు చక్కని కంపెనీ అయింది.

పద్మిని 'ఒక మంచి జమీందారు కథ వ్రాయాలి' అని అంటున్నది కొన్ని రోజుల నుండీ కాదు. దాదాపు రెండేళ్ళుగా ఆమె నోట ఈ మాట వింటున్నాను. అందరు పిల్లలకు కథలంటే, ఆటవస్తువులంటే ఆసక్తి ఉంటుంది. ఆ ఆసక్తిలోనూ వైవిధ్యముంటుంది. కొంతమందికి సాహస గాథలంటే ఇష్టమయితే, మరి కొందరికి రాజులరాకుమారుల కథలంటే ప్రాణం. అలాగే పద్మినికి కథలంటే ఇష్టం. ఆ అమ్మాయి ప్రత్యేకంగా కోరుకునేవి జమీందారుల కథలు. చెప్పే ప్రతీ కథలో తప్పని సరిగా ఒక జమీందారు ఉండి తీరాలి. అందులోనూ, అతను మంచివాడే అయి ఉండాలి. చిన్నప్పుడు అటువంటి జమీందారుల కథలను చెప్పమని పట్టుపట్టి మరీ చెప్పించుకునేది. కాస్త పెద్ద అయ్యాక, నేనే మంచి జమీందారు కథను వ్రాస్తానని చెప్పసాగింది. ఈ ఆశ మాత్రం ఆమెలో చాలా గాఢంగా ఉంది. వచ్చిన కష్టమల్లా, చిన్న వయస్సు కావడం వల్ల, ఎలా మొదలుపెట్టాలో, ఎలా పొడిగించాలో తెలియడం లేదు.

“కథను వ్రాయడం కన్నా ముందు ప్లాట్ రూపొందించుకోవాలమ్మా” అన్నాను.

“అదే, అంకుల్! ఆ ప్లాటే బుర్రకు రావడం లేదు.” తల గోక్కుంది పద్మిని.

“నువ్వు ఇంకాస్త పెద్దదానివి అయ్యాక ఆ బుర్రా పెద్ద దవుతుందమ్మా. అప్పుడు ప్లాట్ దానంతట అదే బుగ్గలా పొంగుకు వస్తుంది.” నేను అన్న దానికి—

“ఐ సీ!” అంటూ అర్థమయినట్లు తల ఆడించింది. మరో రెండు నిమిషాలు ఆగి, పిదప—

“అంకుల్! నిన్న మమ్మీ, డాడీ నన్ను కేకలేశారు. మీరేమో రీసెర్చ్ చేస్తున్నారటగా? నేనేమో మిమ్మల్నిలా మాట్లాడుతూ, డిస్టర్బ్ చేస్తున్నానట. అవునా, అంకుల్?” అంది.

“ఛ, ఛ! లేదమ్మా. నిన్నొకరోజు చూడకపోతే నాకు తోచదు. తెలుసా?” అమాయకమయిన, నిష్కల్మషమయిన ఆమె మోము, చూపులు, నన్ను మంత్ర ముగ్ధుణ్ణి చేస్తూండగా అన్నాను.

“థాంక్యూ అంకుల్! ఇంతకూ మీరు దేని మీద రీసెర్చ్ చేస్తున్నారు అంకుల్?” ఎంతో ఆసక్తిని కనబరుస్తూ అడుగుతూంటే, నేను రీసెర్చ్ చేస్తున్న విషయం, ఈ అమ్మాయికి బోధపడేలా ఎలా చెప్పాలబ్బా? అని అనిపించి నవ్వు వచ్చింది.

“నీకు అర్థం కాదమ్మా!” నా మాట ఇంకా పూర్తి కాకముందే—

“ఓ! లేదు, అంకుల్! నేను అర్థం చేసుకోగలను. చెప్పండి, ప్లీజ్!” బ్రతిమలాడ సాగింది.

“నేను... అంటూ,” “ఆ( పూ..” లతో రెండు క్షణాలు ఆగాను, పదేళ్ళ ఈ బాలికకు ఎలా విశద పరచాలో ఆలోచిస్తూ.

“ఆ.... మీరు?” కళ్ళింత చేసుకుని, నా ముఖంలోనికి చూస్తూ అడిగింది, తెలుసుకోవాలన్న కుతూహలం ఆ కళ్ళలో ప్రతిబింబిస్తూ ఉండగా.

“ఇ. ఎస్. పి. పై రీసెర్చ్ చేస్తున్నానమ్మా.”

“ఇ. ఎస్. పి. నా! అంటే?”

“చూశావా? నీ కర్థం కాదమ్మా.”

“అయ్యో! లేదు, అంకుల్! నేను అర్థం చేసుకోగలను. చెప్పండి, ప్లీజ్!” నేను ఎక్కడ చెప్పడం మానేస్తానో అని తొందర పెట్టసాగింది.

“ఇ. ఎస్. పి. అంటే ఎక్స్‌ట్రా సెన్సరీ పెర్సెప్షన్, అమ్మా!”

“ఆహా!” తల ఆడించి—

“ఎక్స్‌ట్రా సెన్సరీ పెర్సెప్షన్ అంటే?” అంది.

“అంటే ...” క్షణం ఆలోచించి చెప్పసాగాను. “మనకు పంచేంద్రియాలు ఉన్నాయి కదూ?”

“కళ్ళు, ముక్కు, చెవులు, నాలుక, చర్మం— ఇవి పంచేంద్రియాలు.”

“ఇవి చేసే పనులేమిటో కూడా నీకు తెలుసు. మనం ఈ ఇంద్రియాలు చెయ్యలేని వాటిని చెయ్యగల మమ్మా! అంటే— ఈ కళ్ళు చూడలేని వాటిని చూడగలము. చెవులు వినలేని వాటిని వినగలము. ఇంకెన్నో కూడా ఈ దేహానికి, అందులో ఉన్న పంచేంద్రియాలకు అతీతమయిన వాటిని చేయగలము” అంటూ, టెలిపతీ, క్లియర్ వాయన్స్ గురించి ఆమె అర్థం చేసుకునే విధంగా చెప్పాను. నేను చెప్పినది అర్థం చేసుకున్నట్టుంది. అందుకే—

“ఐ. సీ! మీరు టెలిపతీ, క్లియర్ వాయన్స్ పై రీసెర్చ్ చేస్తున్నా రన్న మాట!” తల ఆడిస్తూ అంది.

“అంతేకాదు. ఇ. ఎస్. పి. లో గగనయానం— అంటే ఆస్ట్రల్ ట్రావెల్ కూడా వస్తుంది.” ఆమె అర్థం చేసుకోవడం చూసి ఇంకా చెప్పుకుపోసాగాను ఉత్సుకతతో.

“ఆస్ట్రల్ ట్రావెలా? అంటే?” అడిగింది కుతూహలం వ్యక్తమవుతూండగా.

“అంటే — నీ దేహాన్ని వదిలి, నువ్వు యథేచ్ఛగా పోవాలనుకున్నచోటికి పోగలవన్న మాట!”

“నేను పోగలనా?” ఆశ్చర్యంగా అడుగుతూంటే నవ్వు వచ్చింది.

“నువ్వు పోలేవు. ఆ మాటకువస్తే గగనయానం చెయ్యడం చాలా చాలా కష్టం. కోటికి ఒక్కరూ ఉండరనే చెప్పవచ్చు. నీవు గ్రహించాలని నిన్ను ఉదాహరణగా తీసుకుని చెపుతున్నాను.”

“ఇమ్‌పాసిబుల్, అంకుల్! నా ఈ దేహాన్ని వదిలి, యథేచ్ఛగా పోవాలనుకున్న చోటికి పోవడం ఎలా సాధ్యం?”

“అసాధ్యం అనుకున్నది మనం చేయగలమమ్మా. ఎలా చెయ్యగలము? అన్న దానిని కనుగొనాలి మరి.” నేను అలా అన్నందుకు ఆ అమ్మాయి —

"ఏమిటో, అంకుల్? నాకు మీరు చేస్తున్న ఈ రీసెర్చ్ ఆసక్తికరంగా కనిపించడం లేదు. మీరు న్యూరో సర్జన్ కావడం బదులు రసాయన శాస్త్రజ్ఞులై కార్బన్ పై రీసెర్చ్ చేసి ఉంటే బాగుండేది. మీకు తెలుసా, అంకుల్? రాక్షస బొగ్గు నుండి వజ్రాలు తయారు చేయవచ్చు" అని కళ్ళు మాణిక్యాల్లా మిలమిలా మెరుస్తూండగా అంది. ఆ అమ్మాయికి జమీందారు కథలు మల్లేనే రసాయన శాస్త్రమంటే ఆసక్తి ఎక్కువ. జమీందారు కథను వ్రాయాలి — అని చెప్తున్నట్టు, 'రాక్షసి బొగ్గు నుండీ వజ్రాలను తయారు చెయ్యవచ్చు' అని సాధారణంగా అంటూనే ఉంటుంది.

"చూడు, పద్మమ్మా ! (అది నేను ముద్దుగా పిలిచే పేరు ) — నువ్వు పెద్దయ్యాక, గొప్ప రసాయన శాస్త్రజ్ఞురాలివై రాక్షస బొగ్గు రాసి పోసుకుని, మంచి జమీందారు కథలు వ్రాస్తూ, బోలెడన్ని వజ్రాలు తయారు చెయ్యి. ఏం?" హాస్యానికంటున్నానని గ్రహించిన ఆ సూక్ష్మగ్రాహి—

"పోండి, అంకుల్!" అని మూతి ముందుకు పెట్టింది. అంతలోనే వాళ్ళమ్మ—నళిని పిలిస్తే—

"మమ్మీ పిలుస్తూంది. ఈ వేళ త్వరగానే పడుకోవాలి, అంకుల్! రేపు స్కూలు వాళ్ళ మందరం ఫతేపూర్ సిక్రీ వెళుతున్నాం" అని చెప్పి పారిపోయింది.

* * * *

ఆదివారం పిక్‌నిక్ వెళ్ళిన పద్మిని సోమవారం నాడు, తెలతెలవారుతూండగానే పరుగు పరుగున వచ్చింది —



"నా జమీందారు కథకు ప్లాటు దొరికిపోయింది, అంకుల్, దొరికిపోయింది!" అంటూ. ఆ కళ్ళలో నేను ఇంతకు ముందు ఏ నాడూ చూడనంతటి సంతోషం పొంగి పొర్లుతూ ఉంది. కళ్ళలో చిందులు వేస్తున్న ఆ సంతోషం, సంభ్రమం ఆమె లోని కోరిక ఎంత బలమైనదో తెలుపుతూ ఉన్నాయి. ఆమె కోరికలోని బలాన్ని ఆ కనులలో చూస్తున్న నేను, నాలో నేనే ఆశ్చర్యపోయాను — 'ఈ అమ్మాయికి ప్రత్యేకంగా మంచి జమీందారు కథను వ్రాయాలనే కోరిక ఎందుకో?' అనుకుంటూ.

"నిన్న పిక్‌నిక్ వెళ్ళినప్పుడు ఒక పాత బంగళా ముందు మా బస్సు ఆగింది. ఆ బంగళా ముందు నౌకరాళ్ళు పరిచిన లోగిలిలో, గోధుమలను రాశి పోసుకుని, అందులోని రాళ్ళు ఏరుతూన్న ఒక బెంగాలీ స్త్రీని చూశాను. అంతే! ప్లాటు బుగ్గలా బుస్సున పొంగింది." ఏక బిగిని చెప్పుకుపోవడం వల్ల ఆయాసంతో వగరుస్తూ అంది పద్మిని.

"కాస్త నిదానించు. బీ కామ్ !" ఆ అమ్మాయి ఎంతో ఎక్సైటెడ్ కావడం చూసిన నేను అన్నాను. నే నలా అన్నందుకు రెండు నిమిషాలు చెప్పడం ఆపి, గుండెనిండా గాలి పీల్చుకుంది.

"చాలా మంచి ప్లాటు, అంకుల్!" ఉద్వేగాన్ని అదుపులో పెట్టుకోలేకపోతూ చెప్పుకు పోసాగింది.

"ఒక ఊళ్ళోనేమో ఒక మంచి జమీందారు ఉంటాడు. అతనికి ఒకే ఒక కూతురు ఉంటుంది. ఆ అమ్మాయిని అల్లారుముద్దుగా పెంచాడు. అందులోనూ పసితనంలోనే తల్లిని పోగొట్టుకోవడంవల్ల, కంటికి రెప్పలా చూసుకునే వాడు. ఆ అమ్మాయి మంచి పెయింటర్. వాళ్ళ ఇంట్లోనేమో—మున్నా అనే దాదీ ఉండేది."

"దాదీకి పేరు పెట్టావు, మరి. వేరే వాళ్ళకు పెట్టలేదేం?"

"పేరుకేం, అంకుల్? ఏదయినా పెట్టుకోవచ్చు. ఆమె పేరు 'మున్నా' అని పెట్టాలనిపించింది—పెట్టాను. ఆ దాది చాలా చాలా చాలా మంచిది". దాది మంచితనాన్ని మూడింతలుగా చెపుతూ, కథ చెప్పడం సాగించింది.

"ఆ అమ్మాయికి ఒక అలవాటు ఉండేది. ఆ ఇంట్లో బియ్యం, గోధుమలు వంటి ధాన్యాలను బాగుచేయడం ఆ దాది పని. బియ్యం రాశి పోసుకుంటే చాలు—ఈ అమ్మాయి పరుగు పరుగున వచ్చేది. కుప్ప పోసిన గింజలతో ఆడుకుంటూ, ఆ దాది చెప్పే కథలు కబుర్లు వినడమంటే చచ్చేటంత ఇష్టం. ఆ జమీందారు కూతురు పెరిగి పెద్ద అయింది. వాళ్ళ బంగళాకు అదే ఊళ్ళో ఉన్న పేద యువకుడు, చిన్నప్పటినుండీ రోజూ భోజనానికి వచ్చేవాడు. అతను చాలా బ్రిలియంట్. అందుకే జమీందారే అతనిని చదివిస్తూ ఉండే వాడు."

"ఇక నువ్వు చెప్పకు. నేను చెపుతాను." నేను అందుకుని చెప్పసాగాను.

"ఆ జమీందారుగారి ముద్దుల కూతురు ఆ పేద యువకుడినే వివాహమాడుతానని మొండి పట్టు పట్టింది."

ఆశ్చర్యంతో కళ్ళు మిటకరిస్తూ—

"అరె ! ! కనిపెట్టేశారే !" అంది.

"ఇంకా చెపుతాను—విను." గర్వంగా చెప్ప సాగాను.

"తండ్రిలో ఆమాటే అంటే అతను 'ఛట్ ! కూడ' దన్నాడు."

నే నలా అన్నంతనే పద్మిని నవ్వుతూ—

"తప్పులో కాలేశారు, అంకుల్! అతను అలా అననేలేదు. సరికదా—ఇద్దరికీ లక్షణంగా పెళ్ళి చేసి విదేశాలకు పంపించాడు. అతను మంచి జమీందారు, అంకుల్!" అని కథలోని తన జమీందారు పాత్రను వివరిస్తూ అంది పద్మిని.

"అలాగా! కూతురికి కోరిన భర్తను కట్టబెట్టి, తన మంచితనాన్ని సార్థకం చేసుకున్నాడు. ఉ...తరవాత ?"

మళ్ళీ కథ అందుకుంది.

"విదేశాలలో పై చదువులు చదివి, ఆ పేద యువకుడు గొప్ప రసాయన శాస్త్రజ్ఞుడై తిరిగి వచ్చాడు.

"అతనేమో, అతి రహస్యంగా రాక్షస బొగ్గు నుండీ వజ్రాలను తయారు చేసే విధానంపై ప్రయోగాలు జరుపుతున్నాడు. కొన్ని ఏళ్ళకు ఆ ప్రయోగాలు ఫలించాయి. అతని ప్రయోగాల సంగతి అతని భార్యకు తప్పించి ఇంకెవ్వరికీ తెలియదు. అతను ఏదో కాన్ఫరెన్స్‌కు బొంబాయి వెళ్ళ వలసి వచ్చింది. వెళ్ళేముందు, తను ప్రయోగాలు చేసి వ్రాసుకున్న పేర్లను భార్య చేతికి ఇచ్చి దాచమన్నాడు. ఆమె వాటిని తన పడక గదిలోని గోడలో గూడుచేసి పెట్టి, మూసివేసింది. బొంబాయి వెళుతున్న అతనిని ట్రెయిన్‌లోనే ఎవ్వరో చంపేశారు, అంకుల్! ఆ వార్త విన్నంతనే గుండెపగిలి అతని భార్య కూడా చనిపోయింది. అంతటి అమూల్యమయిన ఆ పేపర్లు, ఆ గోడ లోనే ఉండిపోయాయి. కథ ఎలాగుంది, అంకుల్?" ఉత్సాహంతో చెప్పి అడిగింది.

"కథ అసంపూర్ణంగా ఉందమ్మా. ఎందుకా? కాన్ఫరెన్స్‌కు వెళ్ళిన అతను చంపబడ్డాడు. చంపినవారు ఎవ్వరో, వారు ఏమయ్యారో చెప్ప లేదు. ఇక నీ కథను, ఆ జమీందారు కూతురు చావుతోటే కట్ చేసినట్టు ఆపేశావు. ఇంకు చాలా క్యూట్ (చాలా) దాది పాత్ర ఈ కథలో అనవసరం. ఆవిడ బియ్యంలో రాళ్ళు ఏరడం మినహా ఇంకేమీ చెయ్యదు."

"ఇది థీమ్, అంకుల్! ఈ కథలో దాని పాత్ర ముఖ్యం. ఈ థీమును వ్రాస్తే పెద్ద నవలే అవుతుంది."

పద్మిని మాటలకు నవ్వు వచ్చింది. అయినా ఆ అమ్మాయిని నిరుత్సాహపరచడం ఇష్టంలేక—

"తప్పకుండా నవలే వ్రాయమ్మా. కథలోని పాత్రలు చిత్రపటంలోని బొమ్మల్లా, కళ్ళకు కట్టినట్టు ఉండాలి. అప్పుడయితే మరీ బాగా వ్రాయగలవు" అన్నాను.

నా సలహాకు చెవికి ఉన్న జూకాలు అల్లాడేటట్టు తల ఊపింది.

మరో రెండు రోజులలోనే తన డ్రాయింగ్ పుస్తకంతో వచ్చింది.

"అంకుల్! మీ రన్నారే-కథలోని పాత్రలు కళ్ళకు కట్టినట్టు ఉండాలని? ఇదో చూడండి. నా కథలోని పాత్రల బొమ్మలను వేశాను" అంటూ చూపింది.

ఆ బొమ్మలను చూసి ఆశ్చర్యపోయాను. పదేళ్ళ అమ్మాయి గీచినట్టుగా లేదు. ఏ మంచి చిత్రకారుడో వ్రాసినట్టుంది. ముఖ్యంగా ముఖంలోని రూపు రేఖలనుచూస్తే, ఏయే బొమ్మ ఏయే పాత్రదో ఇట్టే చెప్పేటట్టుగా ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే — ఆ అమ్మాయి ఆ బొమ్మలను, ఆయా పాత్రలనే ఎదుట నిలబెట్టుకుని వ్రాసి నట్టుంది. పద్మినిని నాలుగేళ్ళుగాచూస్తున్నా అంత బాగా బొమ్మలు గీయడం నేను ఎప్పుడూ చూడలేదు.



## డామిట్ !

ఒక లేడీ టైపిస్టు బాస్‌ను తన వలలో వేసుకోవాలని చాలా రోజులుగా ప్రయత్నిస్తుంది. ఒక శనివారం సాయంత్రం బాస్ ఆమెను తన గదికి పిలిచి అడిగాడు: "రేపు సాయంత్రం ఏదైనా ఎంగేజిమెంట్ ఉందా మిస్?"

"లేదు, సార్" అంది, మరునాడు తన చిరకాల వాంఛ నెరవేరుతుందన్న ఆశతో.

"మరేం లేదు. ఎల్లుండి అయినా టైముకు ఆఫీసుకు రాగలవో లేదోనని" అన్నాడు బాస్

"పద్మినీ! నేనో సలహా ఇవ్వనా? నువ్వు కథ వ్రాయడం మాని, బొమ్మలుగీస్తే, మంచి ఆర్టిస్ట్‌వి అవుతావమ్మా." ఆమె వేసిన బొమ్మలను చూసి అభినందిస్తూ అన్నందుకు —

"లేదు, అంకుల్! నాకు కథ వ్రాయడమే ఇష్టం" అంటూ వెళ్ళిపోయింది.

మరో నాలుగు రోజుల తరవాత ఇంకొన్ని చిత్రాలను పట్టుకుని వచ్చి —

"అంకుల్! మీ రన్నారే — నా కథ సగంలో ఆగిపోయిందని? చూడండి, పెంచాను. జమీందారు అల్లుడిని ఎవరో చంపేశారన్నానే — ఎవరో ఇద్దరు హంతకులు అతనిని హతమార్చారు, అంకుల్! అతని ప్రయోగాల గురించి అతని భార్యకు తప్పించి ఇంక ఎవ్వరికీ తెలియ దన్నాను. కానీ, ఈ ఇద్దరు హంతకు

లకు ఎలాగో తెలిసిపోయింది. అందుకే బొంబాయి వెళుతున్న అతనిని హతమార్చి, సూట్‌కేస్‌తో పారిపోయారు, పేపర్లు ఆ సూట్‌కేస్‌లో ఉంటాయనుకుని. వారు పట్టుబడిపోయారు పోలీసులకు. అసలు కారణం చెప్పక డబ్బుకోసం చంపామని బుకాయించారు. ఇద్దరికీ పన్నెండేళ్ళు శిక్ష పడింది. జైలు నించి తప్పించుకుని, మళ్ళీ జమీందారు వద్దకు వచ్చారు, సేవకుల వేషంలో. రాత్రి అతని పడక గదిలో ప్రవేశించి, ఆ పేపర్లకోసం నిర్బంధించ సాగారు. సరిగ్గా అదే సమయానికి మున్నా మేల్కొని కేకపెట్టింది. వారు పారిపోయారు. ఇదో చూడండి—ఇవి ఆ దొంగల చిత్రాలు" అంటూ రెండు విడివిడి పేపర్లను చూపించి—"ఇదో, ఇందులో చూడండి. పాపం! ఆ దుర్మార్గు లిద్దరూ అంత మంచి జమీందారుకు చెరొక వైపున చేరి ఛురకత్తులతో, పిస్తోళ్ళతో ఎలా బెదిరిస్తున్నారో?" అంటూ మరో చిత్రాన్ని చూపితే ఆశ్చర్య పోయాను. చిత్రం వ్రాసిన ఆ తీరు, వారి ఎదుటే నిలబడి చూస్తూ గీచినట్లుంది.

"ఈ కథను ఎలా పొడిగించా వమ్మా?" అని నేను అడిగిన దానికి నవ్వుతూ, "సీక్రెట్! టాప్ సీక్రెట్!" అంటూ కన్ను కొట్టింది చిలిపిగా.

"అయితే నేను ఊరి నుండి వచ్చేసరికి నీ కథ చక్కగా రూపొంది ఉంటుందన్న మాట!" అన్నాను.

"ఓ! ... మీరు బెంగుళూరు వెళుతున్నారు కదూ, ఏదో పనిమీద? ఆ సంగతే మరిచిపోయాను. మీరు తిరిగి వచ్చేసరికి ఈ కథ మహత్తర మయిన నవలగా రూపొంది ఉంటుంది" అని చెప్పి వెళ్ళిపోయింది.

* * *

రైలులో మొదటి తరగతి పెట్టెలో ఒంటరిగా వెళుతున్న నాకు బొంబాయిలో అదే పెట్టెలోనికి ఎక్కిన మరో ప్రయాణికుడు తోడయ్యాడు. అతని, తోటి పరిచయం వల్ల అతని పేరు నాగభూషణరావు అని, బళ్ళారిలో డి. ఎస్. పి. గా ఉన్నాడని తెలుసుకున్నాను. ఇద్దరి గమ్యమూ ఒక్కటే కావటం వల్ల, కలిసి ఎంతోదూరం ప్రయాణం చేస్తూ ఉండడం వల్ల మా పరిచయాలు వృద్ధి పొందాయి.

అతను సోపు, టవలు తీసుకోవడానికి సూట్‌కేస్ తెరచినప్పుడు బట్టలపై పెట్టిన ఒక వార్తాపత్రిక నా కంట బడింది. అది కంటబడగానే చూడ బుద్ధి పుట్టింది.


"ఆ పత్రికను ఇస్తారా? చదివి ఇస్తాను" అని నేను అడిగిన వెంటనే —

"ఓ ఎస్! బై ఆల్ మీన్స్. కానీ, అది పాత పేపరండి. మా ఊళ్ళోనే వెలువడే ఒక లోకల్ పేపరు" అంటూ పేపరిచ్చి వెళ్ళాడు, బాత్‌రూమ్‌కు. అది ఇంకా తెరుస్తూండగానే, నా కంట బడ్డ రెండు ఫోటోలు నన్ను అమితంగా ఆశ్చర్యపరిచాయి.

"అంకుల్! ఇదో ఆ దొంగల చిత్రాలు" అంటూ, రెండు రోజుల క్రిందట, పద్మిని చూపిన పోలికల చిత్రాలు ఫోటోలుగా ముద్రితమై ఉన్నాయి వాటి క్రిందే.

"జమీందారు రాజా మోహనరావుగారి భవంతిపై దొంగల దాడి" అన్న పెద్ద పెద్ద అక్షరాలు కంటపడి నన్ను మరింత దిగ్భ్రమ పరిచాయి. చకచకా క్రింది వాక్యాలు చదవ సాగాయి నా కళ్ళు.

"నిన్న రాత్రి ఒకటిన్నర — రెండు గంటల ప్రాంతంలో, నౌకర్ల వేషంలో భవంతి లోనికి ప్రవేశించి, ఆయన పడక గదిలోకి జొరబడి, ఆయన అల్లుడు రాజారాం చేసిన ప్రయోగాల పేపర్లకోసం నిర్బంధిస్తూ ఉండగా, దాది మున్నా మేల్కొని, చూసి, గట్టిగా అరవగా ఆ అరుపులకు నౌకర్లందరూ మేలుకోవడం పసిగట్టి, ఆ చోరులు పారిపోయారు. పోలీసులు వారికోసం తీవ్రంగా గాలిస్తున్నారు."




'అంకుల్! నా కథను పొడిగించాను' అంటూ చెప్పిన పద్మిని ప్రతి మాటా నగారా మోతలా మోగసాగింది. ఆ శబ్ద తరంగాలు నాలో ఇంతకు ముందెన్నడూ ఎరుగని ఉత్తుంగ ఆలోచనా తరంగాలను పైకి లేపసాగాయి. పైకిలేస్తున్న ఆ తరంగాలు నన్ను చైతన్య రహితుడిని చేశాయి.

"ఏమిటలా స్టాచ్యూలా కూర్చుండి పోయారు?" బాత్ రూమ్‌లో నుండి వస్తూ అన్న నాగభూషణరావుగారి మాటలు నన్ను ఈ లోకంలోకి లాక్కొచ్చాయి.

"ఈ. . .ఈ. . . జమీందారు గురించి మీకు తెలుసా?" విదిత పరచలేని ఉద్రిక్త మేదో నన్ను చుట్టు ముట్టి, ఉక్కిరి బిక్కిరి చేస్తూండగా అడిగాను.

అకస్మికంగా నాలో వచ్చిన ఆ మార్పును కని, వింతగా చూస్తూ చెప్పుకు పోసాగాడు అతడు.

"ఆయన మా ఊరి జమీందారు. చాలా మంచివారు కానీ, పాపం! ఎంతఉండీ ఏం ప్రయోజనం? భగవంతుడు, అగాధ మంతటి లోటును నింపా డతని గుండెలో.

"కలగక, కలగక ఒక్క సంతానం కలిగింది. ఆ అమ్మాయి పసిపాపగా ఉండగానే జబ్బు చేసి భార్య పోయింది. మరో పెళ్ళయినా చేసుకోకుండా అల్లారుముద్దుగా పెంచారు. ఆమె కోరినట్లుగానే పేద వాడి కిచ్చి పెళ్ళి చేశారు." ఢిల్లీలో వారం రోజుల క్రిందటే పద్మిని కథలా చెప్పినదంతా బళ్ళారి వాస్తవ్యుడయిన నాగభూషణరావుగారి నోటి నుండీ వింటూ ఉంటే, అద్భుత సాగరమే నన్ను చుట్టు ముట్టినట్లయింది. "అతను అంటే రాజారాం మంచి రసాయన శాస్త్రజ్ఞుడు. . ." అతని నోటి నుండి వినవస్తున్న ప్రతి మాటా నన్ను ఆశ్చర్యంలో ముంచి వేస్తూ, వూపిరి బంధించి వేస్తున్నట్లనిపించింది. నా మెదడులోని ఆలోచనలు, భావాలు అన్నీ పద్మిని అన్న పేరుతో ఇంకిపోయినట్లయింది. అదే—అదే పేరే నా బుర్రలో, నగారా మోతలా ప్రతిధ్వనించ సాగింది. అప్పటి నా మెంటల్ స్టేట్ వర్ణనాతీతం. నా లోని ప్రతి చలనమూ, ప్రక్రియా ఆగిపోయినట్లయింది. "సార్! సార్! ఏమిటి? ఎందుకిలా అయిపోయారు?" గాభరాగా, బలంగా కుదుపుతూ నన్ను వాస్తవానికి తీసుకు వచ్చాడు నాగభూషణరావు. అతనికి ఏదో చెప్పాలని, ఎంతో చెప్పాలని కట్ట తెగిన ప్రవాహంలా తహతహ లాడుతూంది నా మనస్సు. కానీ, ఉప్పెనలా పొంగుకు వస్తూన్న ఆ అద్భుతం నా గొంతునుండీ మాటను వెలుపలికి రానివ్వడంలేదు. చెప్పాలనుకున్నది మాటల్లో పెట్టలేక పోతూంది ఈ మెదడు.

"ఈ. . .ఈ. . . జమీందారు, మా పద్మిని. మా. మా. పద్మిని. జమీందారు." ఆ రెండు పేర్లు తప్పించి మరి ఇంకేమీ పలక లేకపోయాను.

"మీ పద్మిని ఎవ్వరు? మా జమీందారుగారికి, ఆమెకు ఏమిటి సంబంధం?" వెర్రి మొగం వేసుకుని అడుగుతున్నాడు అతను. అతని మాటల్లో గాభరా కూడా ఉంది.

"చెబుతాను" అంటూ నన్ను ఆవిర్భవించిన

భావావేశం నుండి తేరుకుని పద్మిని గురించి చెప్పాను.

"ఏమిటీ?" నిశ్చేష్టుడయ్యాడు అతను.

"ఆ అమ్మాయిని చాలాసేపుగా చూస్తున్నాను" అంటూ పద్మిని లోని ప్రత్యేకమయిన శక్తి గురించి చెబితే—అంతా విని, "నిజే! తప్పకుండా మీ పద్మినే మా జమీందారుగారి కూతురు" అన్నాడు.

"నాకూ అలాగే అనిపిస్తూ ఉంది" అంటూ నేను అనుకున్నది బయట పెట్టాను.

దానితో నాకు బెంగుళూరు వెళ్లాలని అనిపించ లేదు. ఇద్దరమూ అక్కడే మా పనులను మానుకుని ఢిల్లీ వెళ్లాము. పద్మిని వ్రాసి చూపిన చిత్రం లోని ఆనవాళ్లను బట్టి, ఇంకా మాట్లాడగానే జమీందారును పోల్చుకో గలిగాను. నేను చెప్పినది విన్న మోహనరావు ఆనందం అంతా ఇంతా కాదు. దాది కూడా ఉంది. ఆమె పేరు మున్నామే. త్రిపురాంబాదేవి, రాజారావు పోలికలను చూశాను. ఆ ఇద్దరినీ కూడా పద్మిని తన డ్రాయింగ్ పుస్తకంలో చిత్రించి చూపింది. పద్మినికి జమీందారు కథకు స్ఫూర్తి ఎలా వచ్చిందో చెప్పి మున్నా—

"చిన్నప్పుడు పెద్దమ్మగారు (త్రిపురాంబా దేవికి మున్నా పెట్టుకున్న పేరది) నేను పాపాలు తాళ పోసుకుంటే చాలు, పరుగు పరుగున వచ్చేది. ఆ గిలిబిలి భాషకుంటూ నా కథలు, కబుర్లు వినకుంటే ఎంతో కష్టం" అంటూ కళ్లు ఒత్తుకుంది. ఆ పోర్చు సంగతి గుర్తుకు వచ్చి, పెద్దమ్మ పడక గది దగ్గరకు వెళ్ళాను. అది బీగం వేసి ఉంది.

"అమ్మాయి పోయిన ఘడియ నుంచీ కాదు. నిన్నటిదాకా ఆ గదిని మూసివేయించారు, బాబూ!" కారణం తెలిపాడు మోహనరావు. ఆ గది చాలా విశాలంగా ఉంది. పద్మిని గోడలో ఉంచిన చెప్పిందే కాని, ఫలానా చోట అని చెప్పలేదు కాబట్టి ఆ కాగితాలను చూసే ప్రయత్నం తర్వాతకి మానుకున్నాను. ఆ అమ్మాయినే అక్కడికి తీసుకు వచ్చే ఆలోచనలో ఉన్నాను.

"మా పద్మినిని తీసుకు రండి, బాబూ" అంటూ యాచకుడిలా అర్థించాడు జమీందారు. అతని అర్థింపు నన్ను ద్రవింప జేసింది. కరిగిపోతున్న హృదయంతో అతని మంచితనాన్ని అంచనా వేసుకో గలిగాను.

"పద్మిని గత జన్మలో మీ చిట్టెమ్మే. అందులో సంశయమే లేదు. గత జన్మ వాసనలు ఈ జన్మ లోనూ అంటి ఉన్నాయి కాబట్టే చిన్నప్పటినుండీ 'మంచి జమీందారు' కథపై అంత మోజు చూపేది. తన భర్త చేసిన ప్రయోగాలను, 'మీరు కార్బన్ పై రీసెర్చ్ చేయండి, అంకుల్' అంటూ బయట పెట్టేది. అంతేకాదు. ఫతేపూర్‌సిక్రీ వెళ్ళినప్పుడు ఒకామె గోధుమలు బాగుచేయడం చూసిన వెంటనే గత జన్మనంతా గుర్తుకు వచ్చింది. ఎటు వచ్చి, ఆ గుర్తు రావడం స్ఫురణలాకాక, కథకు స్ఫూర్తిలా వెలుగులికి వచ్చింది. ఇక ఈ దొంగలుపడిన దానిని క్లియర్ వాయన్స్ వల్ల చూసి ఉండాలి. దొంగలుపడ్డ మరునటి రోజే వచ్చి చెప్పింది. 'కథను ఎలా పెంచావు?' అంటే కన్నుకొట్టి,

'సీక్రెట్' అంది. చెప్పకుండా ఆమె ఏ కాతురు. అందులో ఇసుమంతయినా సంశయం లేదు.

నేను చెప్పినదంతా విన్న జమీందారు కళ్లు ఆనందంతో వర్షిస్తే, మున్నా వెక్కివెక్కి ఏడవ సాగింది.

"ఇక ఏడవకు. మీ చిట్టెమ్మ వస్తుందిది." మోహనరావు అంటూంటే మున్నా ఇంకా గట్టిగా ఏడుస్తూ చెప్పదానిలా తలను ఆడిస్తూ —

"లేదు, బాబూ! మీ పద్మిని మా చిట్టెమ్మే అయితే సంతోషమే. కానీ, కాదు, బాబూ! మీ పద్మిని మా చిట్టెమ్మ తల్లి కానేకాదు. దేవత లాంటి ఆ తల్లిని దేవుడు చాలా కఠినంగా శిక్షిం చాడు" అంటూ హిస్టీరియా వచ్చిన దాని లా ఏడవ సాగింది. ఆ వాక్యం విని పోయిన మేము, ఆమెను చూస్తూ ఉండిపోయాము. కొంతసేపటికి తేరుకుని—

"లేదు, మున్నా! మా పద్మినే మీ చిట్టెమ్మ. అది నిస్సంశయం" అన్నాను నేను.


విని కేకలు పెట్టానని అబద్ధం చెప్పాను." చెప్పి మరోక మారు కళ్ళు ఒత్తుకుంది.

నాకు ఇదంతా అర్థంకాని ముడిలా కనిపించ సాగింది. పద్మిని చెప్పిన కథనుబట్టి, వ్రాసి చూపిన బొమ్మల బట్టి ఆమే త్రిపురాంబాదేవి అని రూఢిగా తెలుస్తూనే ఉంది. మున్నా చెప్తున్నది, ఒక్కరే అనుకున్న ఇద్దరి మధ్య ఇనప కర్టెన్ వేసేసింది. నేను ఈ సంగతి తేల్చలేకపోయాను. అందులోనూ ఇ. ఎస్. పి. పై రీసెర్చి చేస్తున్న నాకు ముఖ్య మయిన పని దొరికినట్లయింది.

* * *

నేను, నాగభూషణరావు ఇద్దరమూ ఢిల్లీ వెళ్ళాము. పద్మినిని కూర్చొబెట్టుకుని—నళినితోను, వెంకటేశ్వర్లుతోను సంగతంతా చెబితే, వారి ఆశ్చర్యం అంతా ఇంతా కాదు.

"నేను త్రిపురాంబా దేవినా?" మా కందరికన్నా ఎక్కువగా ఆశ్చర్యపోతూ అడిగింది పద్మిని. ఇక్కారికి




"కాదు, బాబూ, మా చిట్టెమ్మ తల్లి మా... చిట్టెమ్మ తల్లి, దయ్యమయింది, బాబూ!" ఏడుస్తూనే అతి కష్టం మీద ఈ మాట చెప్పి, పొగిలి ఏడవసాగింది మున్నా.

"అవును, బాబూ! ఆ సంగతి నాకు మొన్ననే — అంటే దొంగలుపడ్డ రాత్రి తెలిసింది. అయ్యగారి పడక గది ఉన్న వరసలోని కట్ట కడపటి గది నాది. అయ్యగారి గది ఎదురుగానే చిట్టెమ్మగారి గది ఉంది. రాత్రి గదిలోనుంచి ఏవో మాటలు వినిపిస్తే, వెలుపలికి వచ్చాను. కారిడార్‌లో అయ్యగారి గది కిటికీ దగ్గ నిలబడి ఉంది తెల్లని ఆకృతి. కొంచెం దూరంలో ఉన్న నాకు ముఖం స్పష్టంగా కనిపించింది. ఆమె మా చిట్టెమ్మ తల్లే, బాబూ! ఆమెను చూసే నేను భయంతో గట్టిగా కేక పెట్టాను. నౌకర్లంతా దరూ మేల్కొన్నారు. ఆమె మూసి ఉన్న ఆ తలుపుల గుండానే సునాయాసంగా తన గదిలోకి వెళ్ళడం చూశాను, బాబూ! ఆ తల్లి దయ్యమయిందన్న విషం లాంటి నిజం కక్కలేదు. దొంగల మాటలు,

రావడానికి నళిని, వెంకటేశ్వర్లు మొదట ఇష్ట పడ లేదు. అక్కడికి వచ్చి గతం గుర్తుతెచ్చుకుంటే పద్మినికి ఈ జన్మ స్ఫురణ ఎక్కడపోతుందో అన్న భయమే దానికి కారణం.

"అలా జరగదు. ఆమెకు నేను తన గత జన్మ గురించి చెప్పేశాను. మెంటల్లీ షి ఈజ ప్రిపేర్డ్ టు ఫేస్ ఇట్. అలా చెప్పక ఉన్నపళంగా తీసుకువెళ్ళి ఉంటే, షాక్ వల్ల అలా జరిగే అవకాశం ఉండేది. అక్కడికి వెళ్ళాక గుర్తుకు వచ్చినా షాక్ లాంటిది కలగదు, ఆమెకు చెప్పాను కాబట్టి. తీసుకువెళ్ళి చూస్తే, గుర్తుకు తెప్పించడమే శ్రేయస్కరం. ఇప్పుడు కాకపోయినా, మరి ఇంకెప్పుడయినా తనే త్రిపురాంబాదేవిని అప్పుడు గుర్తుకు వచ్చే అవకాశం ఉంది. ఎప్పుడు ఇంకేదయినా కాంప్లికేషన్స్ రావచ్చు. గత జన్మ స్మృతులు ఆమెను వెన్నంటే ఉన్నాయి. ఎటు వచ్చి అవి సబ్—కాన్షస్ లో ఉన్నాయి. దానిని కాన్షస్‌నెస్ లోనికి తీసుకురావాలి. లేని పక్షంలో మరెప్పుడయినా వెలుపలికి వచ్చి, ఆమె

మనస్సుపై తీవ్ర పరిణామం తెచ్చే ప్రమాదం ఉంది" అని చెప్పిన పిదప వారు బయలుదేరారు. "ఆ దొంగలను ఎలా చూశావమ్మా?" అని అడిగిన దానికి —

"రాత్రి కలలో చూశాను, అంకుల్!" అంది పద్మిని. దానిని గురించి ఇక ఎక్కువ అడగలేను. 'నా చిట్టెమ్మ దెయ్యమయింది, బాబూ!' అన్న మున్నా మాటలు గింగురుమంటూండగా ఆ సంగతి అక్కడికి వెళ్ళాకే పరిశీలించాలనుకున్నాను. దారి పొడుగునా మోహనరావు గురించి చెబుతూ, నువ్వే త్రిపురాంబా దేవివి అని చెప్పకుండా వస్తున్నాను — ఒక్కసారి వెళ్ళింతే షాక్ లాంటిది కలుగరాదని. అయినా లోలోపల భయంగానే ఉంది— గతం గుర్తుకు వచ్చి, ప్రస్తుతం అంతా ఎక్కడ మాసిపోతుందోనని.

కారు సింహద్వారం వద్దకు చేరుతుండగానే ఫర్లాంగు దూరంలో ఉన్న, పాతకాలపు రెండు అంతస్తుల భవంతిని చూసిందే, వణుకుతూన్న తన చేతితో నా చేతిని పట్టుకుని —

"నేనే ... నేనే త్రిపురాంబాదేవిని, అంకుల్" అంది. ఆమె మోము, ఏరు చెమటలతో తడిసి పోవడం చూసి— "అవునమ్మా, నువ్వే త్రిపురాంబా దేవివి. కానీ, అలా ఎక్సైట్ కారాదు. బీ కామ్!" అని చెమట తుడుస్తూ వెన్ను దరుస్తూ అన్నాను. విశాలమయిన పోర్టికోలో నిలబడిన వృద్ధ జమీందారును చూసిందే తడవుగా — "నాన్నా!" అంటూ వాటేకుకుంది. అతను ఎత్తుకుని గుండెలకు హత్తుకున్నాడు.

"దాదిమా!" అంటూ మున్నాను కౌగలించుకుంది. నళిని, వెంకటేశ్వర్లు తమ దనుకున్న అపురూపమయిన వస్తువేదో రెక్కలు వచ్చి ఎగిరి పోయినట్టు చూస్తున్నారు. ఆ క్షణంలో మాత్రం దోషిలా తల వాల్చేశాను. మోహనరావు వద్దకు వెళ్ళిన పద్మిని, పట్టరాని సంతోషంతో సతమతమయి పోతూ —

"నాన్నా! ఈయన డాక్టర్ రామ్‌నాథ్. వారు అంటూ ..." మునుపే పరిచయమున్న, నన్ను మళ్ళీ పరిచయం చేయడం చూసి, 'అమ్మయ్య!' అనుకుంటూ గుండె నిండా గాలి పీల్చుకున్నాను. పూర్వజన్మమంతా గుర్తుకు వచ్చిన పద్మినికి ఈ జన్మ గుర్తు ఉంది. ఎటువచ్చీ, గత జన్మనంతా గుర్తుకు రావడం వల్ల, ఎంతో ఎదిగిపోయినట్టు ఉంది. పదేళ్ళ బాలికలో ఒక యువతి మాటలు, చేతలు చూస్తున్నాను. తన గది వద్దకు తనే వెళ్ళింది— మూసివేసిన కారణం తెలుసుకుని—

"ఇప్పుడు నేను వచ్చేశానుగా? అదీ కాక అందులో విలువయిన పేపర్లు ఉన్నాయి" అంటూ తెరిపించి, ఒక వైపు గోడవద్దకు వెళ్ళి, ఒక చోట వేలితో కొట్టి, అక్కడ సున్నం ప్లాస్టర్ తీయించి, ఒక ఇటుక లాగింది. పదకొండు సంవత్సరాల క్రిందట పెట్టిన పేపర్లు నిధిలా కంటపడ్డాయి. దీనితో పద్మినే త్రిపురాంబా దేవి అని తేలిపోయింది.

"చూశావా, మున్నా? నువ్వేమో మా చిట్టెమ్మ దెయ్యమయ్యిం దన్నావే" నేను అడిగిన దానికి—

"అదే నాకు బోధపడకుండా ఉంది, బాబూ! నేనా కిటికీ వద్ద నిజంగా తెల్లని ఆకారాన్ని చూశాను, బాబూ!"

"నీకు వయస్సయ్యింది. భ్రాంతి ఏదో కలిగి ఉంటుంది." మోహనరావు అన్నాడు.

"లేదు, బాబూ! భయం, భ్రాంతి కానేకాదు" అంటూ ఆ కిటికీ వద్దకు వెళ్ళి —

"ఇక్కడ నిలబడి ఉంది ఆ ఆకృతి. ఇలా నడుస్తూ ఈ గదిలోకి వెళ్ళింది. ముఖం స్పష్టంగా కనిపించింది. పోలికలు చిట్టెమ్మవే" అని చెప్పింది. ఆమె చెప్పినదంతా విని, కిటికీని చూసిందే తడవుగా పద్మిని —

"అంకుల్! కథను ఎలా చెప్పావు? అన్నప్పుడు 'బ్లాక్ స్క్రీన్' అన్నాను—గుర్తు ఉందా? ఆ రాత్రి నాకు ఒక వింతయిన కల వచ్చింది. ఆ కలలో నేను త్రిపురాంబా దేవిని అయిపోయాను. వెనుకటి శకలా గాలితో తేలిపోతున్నాను, అంకుల్! ఇక్కడే ఈ కిటికీ వద్దే నిలబడి చూశాను. అక్కడే నుండి నా గదిలోకి వచ్చాను. మూసిన తలుపులు నన్ను అడ్డగించలేదు. గోడలోని పేపర్లనూ చూశాను. కల అయిపోయింది. మెలకువ వచ్చేసింది. ఢిల్లీలో నా పరుపుపై ఉన్నాను" అంది.

పద్మిని చెప్పినదంతా విన్న నా బుర్ర చకచకా పనిచేయ నారంభించింది. మెదడులో మెరుపులా మెరిసిన తలపు ఒకటి ఈ చిక్కుముడిని అతి సులువుగా విప్పేసి, బలమయిన ఆ ఐరన్ కర్టెన్‌ను తొలగించి వేసింది.

"మున్నా! అవును. నువ్వు మా చిట్టెమ్మనే చూశావు."

"నేను చిట్టెమ్మను" పద్మిని అంది.

"అవును. నువ్వే చిట్టెమ్మవు. అంతేకాదు. ఢిల్లీలో ఉన్న నువ్వు ఇక్కడికి రాగలిగావు." అక్కడ ఉన్న అందరూ నేను చెప్తున్న దానిని నోరు తెరుచుకుని వింటున్నారు. "నువ్వు — అంటే నీ ఆస్ట్రల్ బాడీ ఇక్కడికి వచ్చింది. ఆ మూడు రోజుల మునుపే, గతమంతా కథలా స్ఫురణకు వచ్చేసింది నీకు. అంటే కాన్షస్‌గా నీకు తెలియక పోయినా, నీ సబ్‌కాన్షస్‌నెస్‌కు తెలిసిపోయింది, నువ్వే త్రిపురాంబా దేవివని. అందుకే నీ సూక్ష్మ శరీరం నువ్వు గాఢ నిద్రలోకి జారుకోగానే, దేహం నుండీ వేర్పడి ఇక్కడికి వచ్చింది. మున్నా చూసింది నీ సూక్ష్మ శరీరాన్ని. దానిని చూసి దయ్యమనుకుంది. ఆమెకు సిక్స్త్ సెన్స్ ఉండి ఉండాలి. అందుకే చూడగలిగింది. సూక్ష్మేంద్రియమే సూక్ష్మ శరీరాన్ని చూడగలదు. నీకు ఇ. ఎస్. పి. బ్రహ్మాండంగా ఉందమ్మా!" చిక్కుముడి విప్పుతూ అన్నాను. అందరి నోళ్ళలోనూ, 'ఇ. ఎస్. పి.' ప్రతిధ్వనిస్తూ ఉండగా, నేను పద్మినిని చూస్తూ ఉండిపోయాను. ★

మధుమాలతి — డా. ఎన్. ఎస్. శర్మ

